మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :113 | ఆదివారం 23 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



## కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు!

ఆ భయంతోనే డీలిమిటేషన్‌పై ఆరోపణలు ఎంపీ అర్వింద్ 2లో



## నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు..

కౌశిక్ రెడ్డికి సీతక్క కౌంటర్ 2లో


2లో

డీలిమిటేషన్‌పై ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లెక్కలు, లాజిక్కులతో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి కడుతుంటే.. తెలంగాణకు తిరిగి వచ్చేది మాత్రం కేవలం 42 పైసలేనని చెప్పారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా తక్కువ మొత్తమే పొందుతున్నట్లు తెలిపారు. చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

తమిళనాడులో రూపాయి కేంద్రానికి చెల్లిస్తే కేవలం 26 పైసలు మాత్రమే రాష్ట్ర వాటాగా పొందుతోంది. కర్ణాటకలో రూపాయికి 16 పైసలు, తెలంగాణ 42 పైసలు, కేరళ 49 పైసలు వస్తున్నాయి. అయితే, బిహార్ మాత్రం రూపాయి కేంద్రానికి చెల్లిస్తే.. ఏకంగా 6 రూపాయల 6 పైసలు రిటర్న్‌లో పొందుతోందని ఆసక్తికర లెక్కలు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఉత్తర ప్రదేశ్ స్టేట్ రూపాయికి రూ.2.03, మధ్యప్రదేశ్ రూ.1.73 మేర లాభపడుతోందని చెప్పారు. దక్షిణాధికి జరుగుతున్న అన్యాయంపై కేంద్రాన్ని నిలదీశారు సీఎం రేవంత్. బీజేపీ జనాభా జరిమానాల విధానాన్ని కొనసాగిస్తోందని తప్పుబట్టారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోందని అన్నారు. దేశ ఖజానాకు సౌత్ ఇండియా స్టేట్స్ పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ.. తిరిగి తక్కువ నిధులను మాత్రమే పొందుతున్నామని చెప్పారు.

# తెలంగాణకు 42 పైసలేనా?

### ఇందిరాగాంధీ, వాజ్‌పేయిలు చేసినట్టే..

ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం, 2001లో వాజ్‌పేయీ సర్కారు అలానే చేసిందని గుర్తు చేశారు. అలా కాదని, మోదీ ప్రభుత్వం సీట్ల సంఖ్యను మారిస్తే.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమతుల్యాలు తలెత్తుతాయని హెచ్చరించారు. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. అలా చేస్తే.. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాల పెత్తనం దేశంపై పెరుగుతుందని అన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని.. జనాభా దామాషా ప్రాతిపదిక డీలిమిటేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకమని సీఎం రేవంత్ గట్టిగా చెప్పారు. ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తు చేశారు. అందుకే, సౌత్ ఇండియన్ పార్టీలు, ప్రజలు ఏకమై కేంద్రంపై పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. పునర్విభజన ప్రక్రియపై నెక్స్ట్ మీటింగ్ హైదరాబాద్‌లో నిర్వహిస్తామని.. ఒక భారీ బహిరంగ సభను సైతం పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు.


2లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒకే తాను ముక్కలు

- రేవంత్ రెడ్డి సమావేశాలు: ప్రభుత్వ వైఫల్యాలను దాచేందుకు
- కాంగ్రెస్ అభివృద్ధి కంటే రాజకీయ ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తోంది
- నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- మోడీ ప్రభుత్వంలో రాష్ట్రాలకు నష్టాలు కాదు, పెరిగిన పన్ను వాటా



## మంత్రి కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోండి.. స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

2లో


2లో

# సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం

తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు.బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అంటూ కామెంట్ చేశారు.


2లో

## రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే.. పార్టీ అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారు

## డీలిమిటేషన్ సమావేశం కాదు.. చంబల్ లోయ ముఠా మీటింగ్


2లో


# డీలిమిటేషన్‌తో దక్షిణాది భవిష్యత్తుకు పెను ప్రమాదం

డీలిమిటేషన్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. శనివారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నై వేదికగా జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది భవిష్యత్తుకు పెను ప్రమాదం ఉందని అన్నారు. దశాబ్దాల నుంచి దక్షిణాదిపై వివక్ష కొనసాగుతున్నదని అన్నారు. ఈ విధానం కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, నిధుల కేంద్రీకరణతో పాటు ఆర్థిక నియంతృత్వానికి దారితీస్తుందని, దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆయన హెచ్చరించారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమైనప్పటికీ, భిన్న అస్తిత్వాలు, సంస్కృతులతో కూడిన సమాఖ్య రాష్ట్రమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుత డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం నుంచి దశాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటున్నాయని, ప్రస్తుత డీలిమిటేషన్ ప్రతిపాదనలతో పార్లమెంట్ ప్రాతినిధ్యంతో పాటు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు.


2లో

## నేటి మాట

మీ అపజయాల్ని తప్పటడుగులని ఎప్పుడూ అనుకోకండి. అవి తప్పులు కావు. భవిష్యత్తులో మీరేం చేయకూడదో తెలిపే పాఠాలు.



- ఏపీజే అబ్దుల్ కలాం

# వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలి

## ఏపీ సీఎం సంచలన ఆదేశం

ఏపీ లోని తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం , నల్లజర్ల మండలం , దూబచర్ల గాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను సీఎం చంద్రబాబు ఖండించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



2లో




## హైదరాబాద్ వేదికగా రెండో "డీలిమిటేషన్" సమావేశం..

2లో

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)ని దక్షిణాది రాష్ట్రాల నేతల వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం చెన్నై వేదికగా తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన డీలిమిటేషన్‌పై మొదటి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ, కేరళ, పంజాబ్ సీఎంలు రేవంత్ రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్‌తో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, టీఆర్ఎస్ నేత కేటీఆర్ తదితరులు హాజరయ్యారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే, దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మారుతారని నేతలు ఆరోపిస్తున్నారు. మెరుగైన జనాభా నియంత్రణ చర్యల్ని అమలు చేయడంతో దక్షిణాది రాష్ట్రాల జనాభా తగ్గిందని వారు చెబుతున్నారు.

# తెలంగాణకు 42 పైసలేనా?

**మొదటి పేజీ తరువాయి**

చెన్నై అఖిలపక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన డిమాండ్లు:

25 ఏళ్ల పాటు లోక్‌సభ సీట్లలో ఎలాంటి మార్పులు తీసుకురావద్దు.

పార్లమెంట్ సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి.

పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోని.. ఆ స్టేట్‌లోని జనాభా ఆధారంగా పునర్విభజన చేపట్టాలి.

పునర్విభజన తర్వాత లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం సీట్లు ఇవ్వాలి.

రాష్ట్రాల్లోని నగర, గ్రామ జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్చాలి.

లేటెస్ట్ జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి.

మహిళలకు ప్రతి రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి.

## సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం: కేసీఆర్

తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు.

బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అంటూ కామెంట్ చేశారు.

ఆనాడు బలవంతంగా ఆంధ్రాలో కలిపారు. తెలంగాణను ఇందిరాగాంధీ మోసం చేశారు. మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలి. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదు. కానీ, బీఆర్ఎస్ మాత్రం సింగిల్‌గానే అధికారంలోకి వస్తుంది.. ఇది ఖాయం అని కేసీఆర్ అన్నారు.

కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టని హామీలు కూడా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు.

## కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు! ఆ భయంతోనే డీలిమిటేషన్‌పై ఆరోపణలు: ఎంపీ అర్వింద్

ఎన్నికల్లో ఓటమి భయంతోనే డీలిమిటేషన్ పై డీఎంకే ఆరోపణలు చేస్తోందని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ అనేది దేశానికి బూచిగా చూపించే ప్రయత్నంలో భాగమే ఈ సమావేశమని ఆయన మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటే సపరేట్ చేసి మాట్లాడితే పదును ఉండదని, దక్షిణ భారత్ మొత్తం కలుపుకుంటున్నారని వివరించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. జనాభా యూపీ, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలో ఒకే విధంగా పెరిగిందని, తమిళనాడు రాష్ట్రంలోనే జనాభా కొంత తక్కువ పెరిగిందన్నారు. డీలిమిటేషన్ వలన తమిళనాడుకు కూడా పెద్ద ప్రాబ్లం లేదని, ఇవన్నీ కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు.. చిన్న సమస్యను పెద్దగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అరవింద్ హాట్ కామెంట్స్ చేశారు.

## డీలిమిటేషన్ సమావేశం కాదు.. చంబల్ లోయ ముఠా మీటింగ్

డీలిమిటేషన్ అంశంపై డీఎంకే మీటింగ్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం స్పందించారు. చెన్నైలో జరిగేది దొంగల ముఠా సమావేశం అని విమర్శించారు. అది డీలిమిటేషన్ సమావేశం కాదు.. చంబల్ లోయ ముఠా సమావేశం అని తీవ్ర విమర్శలు చేశారు. డీఎంకే ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడిందని, అనేక అవినీతి కుంభకోణాల్లో డీఎంకే కూరుకుపోయిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేను ఓడించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారని, ప్రజల దారి మళ్లించేందుకే డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోయిందని, కేసీఆర్ కుటుంబ అవినీతి కేసులను కాంగ్రెస్ నీరుగారుస్తోందని అన్నారు.

6 గ్యారంటీలపై పోరాడకుండా కాంగ్రెస్ తో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందన్నారు. చెన్నైలో ఆ రెండు పార్టీలు ఒక్కటైనాయ్ అని, లిక్కర్ దొంగలంతా ఒక్కటయ్యారని విమర్శించారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుంచి బయటపడే దానిపైనే ఈ సమావేశం ఏర్పాటు చేశారని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ పై ఇంతవరకు గైడ్ లైన్స్ వెలువడనే లేదన్నారు. ఆలు లేదు.. చూలు లేదు.. అల్లుడి పేరు సోమలింగం అన్నట్లుగా ప్రతిపక్షాల తీరుందన్నారు.

## నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు.. కౌశిక్ రెడ్డికి సీతక్క కౌంటర్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం ఆసక్తికర చర్చ జరిగింది. రైతు సమస్యలు, రైతు రుణమాఫీ, వడ్ల బోనస్‌పై ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు.. నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా? అని ప్రశ్నించారు. వడ్లకు బోనస్ ఇస్తమని బోగస్ చేసింది మీరు.. వరివేస్తే ఉరి అన్నది మీరు.. అని సీతక్క ఫైర్ అయ్యారు.

నేను ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్ లోనే నివసిస్తున్నా.. వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. నా కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటాడు.. నా జీవన విధానం ప్రజలకు తెలుసు.. అని అన్నారు. మీకు లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో నివసించడం లేదని విమర్శించారు. మా ఇంటివి వచ్చి భోజనం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తున్నట్లు మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అంతకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. గత బడ్జెట్‌లో రుణమాఫీకి రూ. 31 వేల కోట్ల బడ్జెట్ పెట్టారని, నేడు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసినట్లు చెబుతున్నారని, ఇంకా రూ.11 వేల కోట్లకు పైగా రుణమాఫీ ఎందుకు చేయాలేదని ప్రశ్నించారు. ఉదాహరణకు తన హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక దాదాపు 1070 మంది రైతులు రుణాలు తీసుకున్నారని, అందులో రుణమాఫీ 495 మందికి అయింది, ఇంకా 50 శాతం మందికి రుణమాఫీ కాలేదని వివరించారు.

గత బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో రూ.29,114 వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బంధు పథకం లాంటి గొప్ప పథకాన్ని కేసీఆర్ తెచ్చారని గుర్తుకు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతు బంధు పథకం రెండు సీజన్లలో ఎగ్గొట్టిందని, మూడో సీజన్లో రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. కేవలం రూ.12 వేల రూపాయలు వేశామని అంటున్నారని చెప్పుకొచ్చారు. ఇక రైతులకు ఇచ్చే బోనస్ పెద్ద బోగస్ అయ్యిందని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది భవిష్యత్తుకు పెను ప్రమాదం

డీలిమిటేషన్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. శనివారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నై వేదికగా జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది భవిష్యత్తుకు పెను ప్రమాదం ఉందని అన్నారు. దశాబ్దాల నుంచి దక్షిణాదిపై వివక్ష కొనసాగుతున్నదని అన్నారు. ఈ విధానం కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, నిధుల కేంద్రీకరణతో పాటు ఆర్థిక నియంతృత్వానికి దారితీస్తుందని, దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తును నాశనం చేస్తుందని ఆయన హెచ్చరించారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమైనప్పటికీ, భిన్న అస్తిత్వాలు, సంస్కృతులతో కూడిన సమాఖ్య రాష్ట్రమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుత డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం నుంచి దశాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటున్నాయని, ప్రస్తుత డీలిమిటేషన్ ప్రతిపాదనలతో పార్లమెంట్ ప్రాతినిధ్యంతో పాటు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రాతినిధ్యాన్ని, ప్రభుత్వాలతో సంబంధాలను పెంపొందించి మంచి పరిపాలన అందించాలనే ఉద్దేశంతో డీలిమిటేషన్ చేపడుతున్నట్లయితే, రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ఈ విధానానికి ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని కేటీఆర్ సూచించారు. భారత రాష్ట్ర సమితి తరఫున కొన్ని ప్రత్యామ్నాయాలను ప్రతిపాదిస్తున్నట్లు ఆయన తెలిపారు. జనాభా ఆధారంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే స్థానాలను పెంచితే పరిపాలన ఫలితాలు ప్రజలకు సమర్థవంతంగా అందుతాయని, అందుకే పార్లమెంట్ స్థానాలను యథాతథంగా ఉంచి ఎమ్మెల్యే స్థానాలను పెంచాలని ఆయన సూచించారు. లేదంటే, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించడం లేదా రాష్ట్రాలు సాధించిన అభివృద్ధి ఆధారంగా సీట్ల విభజన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్తేమీ కాదని, అయితే మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఈ అన్యాయం మరింత పెరిగిందన్నారు కేటీఆర్. ఆదర్శవంతమైన సమైక్య రాష్ట్ర దేశంలో ఒక ప్రాంతం మరొక ప్రాంతంపై ఆధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు కేటీఆర్. ఈ సమస్య కేవలం ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదని, జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల దేశ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా పునర్విభజన చట్టంలో ఇచ్చిన డీలిమిటేషన్ హామీలను నిర్లక్ష్యం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ప్రయోజనాల కోసం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో డీలిమిటేషన్ చేయకపోగా, జమ్మూ కశ్మీర్‌లో మాత్రం అమలు చేసిందని విమర్శించారు. బీజేపీ వంటి పార్టీలు ఈ సమావేశాన్ని దేశ వ్యతిరేకంగా చూపే ప్రయత్నం చేసినా, "మేమంతా భారతీయులం, దేశ అభివృద్ధి కోసం పని చేస్తున్నాం," అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ సమావేశం తర్వాత ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాల పార్టీలు, నేతలు కలిసి ప్రస్తుత డీలిమిటేషన్ విధానంపై పోరాటం చేస్తామని కీలక ప్రకటన చేశారు.

## హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక : ఎమ్మెల్సీ కవిత



హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక మొదలైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఉంది. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు.

దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయి. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలి. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు.

అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేయాలి. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు%ఔ% ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగింది. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్ కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

## హైదరాబాద్ వేదికగా రెండో "డీలిమిటేషన్" సమావేశం..

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)ని దక్షిణాది రాష్ట్రాల నేతల వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం చెన్నై వేదికగా తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన డీలిమిటేషన్‌పై మొదటి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ, కేరళ, పంజాబ్ సీఎంలు రేవంత్ రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్‌తో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, టీఆర్ఎస్ నేత కేటీఆర్ తదితరులు హాజరయ్యారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే, దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మారుతారని నేతలు ఆరోపిస్తున్నారు. మెరుగైన జనాభా నియంత్రణ చర్యల్ని అమలు చేయడంతో దక్షిణాది రాష్ట్రాల జనాభా తగ్గిందని వారు చెబుతున్నారు.

ఇదెలా ఉంటే తదుపరి, రెండో డీలిమిటేషన్ సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందని స్టాలిన్ ప్రకటించారు. హైదరాబాద్ సమావేశం తర్వాత ఇక్కడే బహిరంగ సభను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తేదీలు ఖరారు చేస్తామని స్టాలిన్ చెప్పారు. శనివారం చెన్నైలో జరిగిన మొదటి సమావేశంలో, డీలిమిటేషన్‌పై న్యాయ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని స్టాలిన్ ప్రతిపాదించారు. అదే సమయంలో న్యాయమైన డీలిమిటేషన్ అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా చూసుకుందామని పిలుపునిచ్చారు.

## వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలి'.. ఏపీ సీఎం సంచలన ఆదేశం

ఏపీ లోని తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం, దూబచర్ల గాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను సీఎం చంద్రబాబు ఖండించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఈ ఘటనపై డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కుట్రతో ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు, ఆయా వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించే వారి పట్ల అత్యంత కఠిన వ్యవహరించాలని సూచించారు. ఈ క్రమంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాలను రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒకే తాను ముక్కలు

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాజ్యసభ సభ్యుడు ఈటల రాజేందర్ బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) , కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడి చేశారు. ఈ రెండు పార్టీలూ ఒకే తాను ముక్కలు అని, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో అనేక సమావేశాలు నిర్వహించడం వెనుక వైఫల్యాలను దాచిపెట్టే ఉద్దేశమే ఉందని ఈటల అన్నారు. హైదరాబాద్‌లో ఒకటి కాదు, ఏకంగా 50 మీటింగ్‌లు పెట్టినా, రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేరని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అభివృద్ధికి కంటే రాజకీయ ప్రచారానికే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.

తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. దీనిపై కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో రాష్ట్రాల ఆదాయంలో నష్టం జరుగుతోందన్న ఆరోపణలను ఈటల ఖండించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెరిగిందని, మౌలిక సదుపాయాల కోసం మరింత నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు.

ఉత్తర ప్రదేశ్ వంటి పేద రాష్ట్రాలకు కేంద్రం అధిక నిధులు కేటాయిస్తోందన్న ఆరోపణలపై ఈటల స్పందిస్తూ, అభివృద్ధి లోపించిన ప్రాంతాలకు ఎక్కువ సహాయం అందించడం తప్పేమీ కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ తప్పుడు ప్రచారంతో ప్రజలను మోసగించేందుకు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి నిధులు తగ్గించారన్న ఆరోపణలు నిరాధారమని, రైల్వే, రోడ్లు, ఇతర మౌలిక వసతుల కలయిక వల్ల రాష్ట్రాలకు మరింత అభివృద్ధి జరుగుతోందని ఈటల వివరించారు.

భారతదేశం గట్టి రక్షణ వ్యవస్థను కలిగి ఉందని, పాకిస్తాన్‌లోని పరిస్థితులను చూస్తే మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న ముందుజాగ్రత్తలు అర్థమవుతాయని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అవినీతి తారాస్థాయికి చేరిందని ఈటల విమర్శించారు. కర్ణాటకలో ప్రస్తుతం 40% కమిషన్ ప్రభుత్వం నడుస్తోందని, ఇది ప్రజలకు తెలిసిందేనని తెలిపారు.


మూసీ నది ప్రక్షాళన గురించి తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దని ఈటల స్పష్టం చేశారు. మూసీ నది శుభ్రంగా ఉంచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాత్రమే మాట్లాడానని, రేవంత్ రెడ్డి పేర్కొన్న సుందరీకరణ గురించి కాదని స్పష్టం చేశారు.

## రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే.. పార్టీ అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారు: రాజాసింగ్

సొంత పార్టీ నేతలపై భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి త్వరలో కొత్త భాజపా అధ్యక్షుడు వస్తున్నారని చెప్పారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా, జాతీయ నాయకత్వమా అని ప్రశ్నించారు. "రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుంది.

గతంలో మనం చూసిన అధ్యక్షుడు గ్రూప్ తయారుచేసుకొని పార్టీకి నష్టం చేశారు. కొత్త భాజపా అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టం. ప్రస్తుతం మంచి నాయకుల చేతులు కట్టి పడేశారు. సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో భాజపా ప్రభుత్వం వస్తుంది. పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దు. సీనియర్ నేతలు, కార్యకర్తల మనసులో మాట బయటపెడుతున్నా. పార్టీ నేతలకు చెప్పాలే గానీ మీడియాకు చెప్పవద్దని కొందరు చెబుతున్నారు. పార్టీ పెద్దల దృష్టికితెచ్చినా వినకపోవడం వల్లే ప్రజల ముందు పెడుతున్నా. సీనియర్ నాయకులను భాజపా గుర్తించలేదు. నామినేటెడ్ పోస్టులను సీనియర్ నేతలకు ఇవ్వడం లేదు" అని రాజా సింగ్ చెప్పారు.

# మంత్రి కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోండి.. స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి కోమటిరెడ్డి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని స్పీకర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో బీఆర్ఎస్ శాసన సభాపక్షం పేర్కొంది.

బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు రాలేదని, నల్లగొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదని కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆధారాలు సమర్పించారు. తక్షణమే కోమటి రెడ్డి పై తమ సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అనుమతించాలని బీఆర్ఎస్ శాసన సభాపక్షం స్పీకర్‌ను కోరింది.

# అసెంబ్లీ ముట్టడి కి బయలుదేరిన బీఆర్ఎస్వి నాయకుల అరెస్ట్.

### బిఆడలేక పాత గజ్జలు అన్నట్లుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన ?...




మోత్కూర్,22 మార్చి (క్రాంతి న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలో పోలీసులు నిరసన కార్యక్రమాన్ని వెళుతున్న వారిని అడ్డుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి బయల్దేరినట్లు సమాచారం అందడంతో మోత్కూర్ టౌన్ బీఆర్ఎస్వి అధ్యక్షుడు జంగ శివ,బీఆర్ఎస్వి మోత్కూర్ మండల అధ్యక్షుడు పబ్బు ప్రవీణ్, బిఆర్ఎస్వి నాయకులు%ఢ%బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్, బీఆర్ఎస్వి నాయకులు సాగర్ మల్లికార్జున్ లను శనివారం ఉదయం మోత్కూర్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులను బీఆర్ఎస్వి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇదేనా ఇందిరమ్మ పాలన?, అక్రమ అరెస్టులేనా ప్రజా పాలన?ఆడలేక పాత గజ్జలు అన్నట్లుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన అంటూ వారు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సానికి రూ.2,00,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కేవలం 12,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని అన్నారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి మోసం చేసిందని తెలిపారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్‌లు ఇప్పటికీ అందలేదని.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధ పాలన కొనసాగిస్తున్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని ఆరోపించారు.

# సురభి కళాకారుని కుటుంబానికి 'పల్లెర్ల' చేయూత

### క్వింటాలు బియ్యం, రూ.5 వేలు నగదు అందజేత



మోత్కూర్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ):నార్కట్‌పల్లి మండలానికి చెందిన ప్రముఖ సురభి కళాకారుడు వనారుసు దామోదర్ రావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త, పల్లెర్ల వెంకన్నగుప్తా ముందుకొచ్చారు. శనివారం మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో, దాత పల్లెర్ల వెంకన్న కళాకారుని కుటుంబ సభ్యులకు క్వింటాలు బియ్యం, రూ.5 వేలు నగదు అందజేశారు.కళాకారుని కుటుంబ సభ్యులు నిరంజన్, ఉపేందర్, సురేష్ సహాయం స్వీకరించి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, దేవినేని అరవింద రాయుడు, గుండు శ్రీను, ఉయ్యాల అంజయ్య, పాలోజు శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, కళలను కొనసాగించేందుకు సమాజం వారికి సహకరించాల్సిన అవసరం ఉందని, కళాకారుల సంక్షేమానికి మరింత చేయూత అందించాలనే ఆకాంక్షను పలువురు వ్యక్తం చేశారు.

# చేనేత బడ్జెట్ సవరించాలని కార్మికుల నిరసన

**- చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు తగిన నిధులు కేటాయించాలి**

**- వనం శాంతికుమార్**

**చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు**




మోత్కూర్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ):చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, వెంటనే సవరించి తగిన నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ డిమాండ్ చేసారు. శనివారం రోజున మోత్కూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం ఇచ్చి నిరసన తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేతన్న కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, హామీల అమలుకు దాదాపు రెండు వేలకోట్ల రూపాయలు కేటాయించ వలసిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం, రూ 371 లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని, ఈ కొద్దిపాటి బడ్జెట్ తో ఇచ్చిన హామీలు ఎట్లా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం తప్ప, కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలనే చిత్త శుద్ధి ప్రభుత్వానికి లేదని నిమర్శించ్చారు. ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కార్మికులను ఆదుకోవలసిన భాద్యత ప్రభుత్వం పై ఉందని, వెంటనే బడ్జెట్ సవరించి ఇచ్చిన హామీల అమలుకు కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, చేనేత నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, రేగోటి శ్రీనివాస్, పసునూరి రమేష్, రవి, పోచం నర్సింహా, జెల్ది సోమయ్య, తవిటి హరినాద్, గుర్రం అంబదాస్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచు కోవచ్చు

### మీ రక్షణ, భద్రత మా బాధ్యత జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి


ములుగు జిల్లా ప్రతినిధి,22 మార్చి (క్రాంతి న్యూస్):ములుగు జిల్లా, వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీ ,నీ అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ , సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



ములుగు జిల్లా ప్రతినిధి /పబ్లిక్ న్యూస్ :ములుగు జిల్లా, వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీ ,నీ అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ , సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జెపి నగర్ ఫేస్ 2 కాలనీ కమిటీ ఎన్నిక.. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా యాకయ్య, ఐలేష్.. అభినందించిన కార్పొరేటర్ మామిళ్ల రాజు



న్యూ శాయంపేట,22 మార్చి (క్రాంతి న్యూస్ ): జె పి నగర్ (జ్యోతిరావు పూలే పేస్ 2 కాలనీ) అధ్యక్షులుగా శివరాత్రి యాకయ్య, ఉపాధ్యక్షులుగా గండ్రకోట ఐలేష్ ను కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారము 31 డివిజన్ జ్యోతిరావు పూలే పేస్ 2 కాలనీ కమిటీని కాలనీవాసులు సమావేశమై అధ్యక్ష , ఉపాధ్యక్షులుగా శివరాత్రి యాకయ్య , గండ్రకోట ఐలేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ , కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ మామిళ్ళ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ అభినందించి స్వీట్లు తినిపించారు . ఈ సందర్భంగా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తామని స్థానిక కార్పొరేటర్ మామిళ్ళ రాజు సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులకు అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని త్వరలోనీ సిసి రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు సౌకర్యం కల్పిస్తానని కార్పొరేటర్



అన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ సురేష్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం.. ఎప్పటి నుంచి అంటే?



తెనాలి,22 మార్చి (క్రాంతి న్యూస్ ): డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరిట స్కూలు విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇకపై మధ్యాహ్న భోజనం మరింత రుచికరం కానుంది. ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం ఉపయోగిస్తామని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తెనాలిలో నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లలో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక మైలురాయిని చేరిందన్న నాదెండ్ల మనోహర్.. రూ.8003 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేయడం ఓ రికార్డుగా అభివర్ణించారు.

వైసీపీ పాలన చీకటి రోజుల నుంచి అన్నదాతను బయటకు తెస్తున్నామని నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. ఖరీఫ్ స్ఫూర్తితో రబీ సీజన్‌లోనూ ధాన్యం కొనుగోలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతోందని నాదెండ్ల మనోహర్ వివరించారు. తేమ శాతం సమస్యలు, తూకం సమస్యలు, గోతాముల కొరత, రవాణా ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే 746 శాతం అధికంగా ధాన్యం కొనుగోళ్లు జరిపినట్లు మంత్రి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం చేరుస్తామని తెలిపారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందన్న ఆయన.. వారి సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో ఏపీ ప్రభుత్వం సాంకేతికతను వినియోగించిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్ కేటాయించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఈ వాట్సాప్ నంబర్‌కు హాయ్ అంటూ మెసేజ్ పంపి రైతులు తమ ధాన్యం విక్రయించేలా చర్యలు తీసుకుంది. వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా తమ ధాన్యం ఏ రకం, ఎంత మేర పరిణామంలో, ఎక్కడ విక్రయించాలో రైతులే షెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించింది. చాట్ బాట్ సేవల ద్వారా రైతులకు ఈ రకమైన వెసలుబాటు కల్పించడంతో ఏపీలో ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తూ రావటంతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగాయి.

# టీటీడీ కీలక నిర్ణయం.. ఆ ఆలయానికి మహర్దశ..



తిరుమల ,22 మార్చి (క్రాంతి న్యూస్ ):తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గంగమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతి గంగమ్మ ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, అందుకు అనుగుణంగా గంగమ్మ ఆలయాన్ని అనివిధాల అభివృద్ధి చేస్తామని టీటీడీ ఛైర్మన్ తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లిని.. తిరుమల శ్రీవారికి సోదరిగా చెబుతారని టీటీడీ ఛైర్మన్ తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నారని.. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా మొదటి విడతలో రూ.3.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు టీటీడీ ఛైర్మన్ వివరించారు. ఇందులో భాగంగా ఆర్చ్, ఎస్ఎస్ గ్రిల్స్, రాతి ఫ్లోరింగ్, డ్రైనేజ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రెండో విడత అభివృద్ధి పనుల కోసం రూ.3.90 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని.. రెండో విడతలో ముఖ మండపం, పోటు, తూర్పు, ఉత్తరం, పశ్చిమ ప్రాకారాలు, మరుగుదొడ్లు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే టీటీడీ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. గంగమ్మ ఆలయ అభివృద్ధికి 14 కోట్ల రూపాయల నిధులు అవసరమని ఎమ్మెల్యే కోరారన్న టీటీడీ ఛైర్మన్.. వచ్చే బోర్డు సమావేశంలో నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే టీటీడీ నిధులతోనే గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

మరోవైపు తిరుపతి గంగమ్మ జాతర ఈ ఏడాది మే 6 నుంచి 13వ తేదీ వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని విధాల సహకారం అందిస్తుందని ఛైర్మన్ వెల్లడించారు. తిరుపతి జాతర అంటే బ్రహ్మండంగా నిర్వహించడం ఆనవాయితీ అని.. గంగమ్మ జాతరను తిరుపతి వాసులు ఎంతో భక్తిభావంతో జరుపుకుంటారని అన్నారు. ఈ నేపథ్యంలో ఏ మాత్రం లోటుపాట్లు లేకుండా తిరుపతి గంగమ్మ జాతరను నిర్వహిస్తామని టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు,

తిరుపతి గంగమ్మ జాతర

మరోవైపు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మను తిరుపతి గ్రామదేవతగా కొలుస్తారు. ఏటా మే నెలలో గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ జాతర, ఏడు రోజుల పాటు జరుగుతుంది. తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఇక గంగమ్మ తల్లి తిరుమల వేంకటేశుడికి చెల్లెలని ప్రతీతి, అందుకే జాతర సమయంలో టీటీడీ నుంచి గంగమ్మకు సారె అందుతుంది. టీటీడీ నుంచి పసుపు కుంకుమ, శేషవస్త్రాలు సహా పుట్టింటి సారెను మేళతాళాలతో తీసుకువచ్చి సమర్పించడం ఆనవాయితీ.

# ఇకపై ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే': మంత్రి లోకేశ్



అమరావతి,22 మార్చి (క్రాంతి న్యూస్ ):ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇప్పటివరకు నెలలో మూడో శనివారం మాత్రమే ఉన్న 'నో బ్యాగ్ డే'ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామన్నారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు.

# చేతికి సెలైన్ తోనే ప్రజాదర్బార్..



మార్కాపురం,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ప్రకాశం జిల్లా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఈ రోజు తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. తీవ్ర అనారోగ్యానికి గురవడంతో ఆయన ఓ చేతికి సెలైన్ పెట్టుకుని.. మరో చేస్తో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అక్కడి నుంచే అధికారులకు వినతుల్లో పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఎమ్మెల్యేపై ప్రశంసలు..

శనివారం రోజు ప్రజాదర్బార్ ఉంటుందని మూడు రోజుల క్రితమే ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తే ప్రజలు ఇబ్బంది పడుతారని భావించిన ఎమ్మెల్యే అలానే కొనసాగించాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఆ కార్యక్రమం కొనసాగింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఎమ్మెల్యేపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఆర్థిక శాఖపై చంద్రబాబు సమీక్ష.. అధికారులకు కీలక సూచనలు



అమరావతి,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, ఢిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు.

# ఏపీ పోలీసులపై మాజీ మంత్రి పేర్ని నాని ఘాటు వ్యాఖ్యలు



ఏపీలో కొంతమంది పోలీస్ ఉద్యోగులు ఖాకీ యూనిఫామ్ వేసుకుని పచ్చ ఉద్యోగులుగా చెలామణి అవుతున్నారని మండిపడ్డారు మాజీ మంత్రి పేర్ని నాని. వారికి టీడీపీ జీతాలివ్వడంలేదని, టీడీపీ నేతల జేబుల్లోనుంచి వారి జీతాలకు ఖర్చు పెట్టడం లేదని, ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్ముతో పన్నులు చెల్లిస్తే దాన్ని జీతంగా తీసుకుంటూ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయడమేంటని నిలదీశారు.

మచిలీపట్నం సబ్ జైలులో ఉన్న వైసీపీ కార్యకర్తలను మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ నేత దేవినేని అవినాష్ తదితరులు పరామర్శించారు. పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తిరునాళ్లలో జరిగిన ఘర్షణకు సంబంధించి 16పై పోలీసులు కేసు నమోదు చేశారు. వారంతా వైసీపీ సానుభూతిపరులని, అక్రమంగా వారిపై కేసులు పెట్టి రిమాండ్ కి తరలించారని ఆ పార్టీ నేతలంటున్నారు. ఈ క్రమంలో వారిని పరామర్శించేందుకు పేర్ని నాని సహా మరికొందరు నేతలు జైలుకి వెళ్లారు. అసలు సంబంధం లేకపోయినా, జగన్ ని అభిమానిస్తున్నారనే కారణంతో సంఘటన జరిగిన సమయంలో అక్కడ లేనివారిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారని ఆరోపించారు పేర్ని నాని.

తిరునాళ్లలో టీడీపీ నేతలకు సంబంధించిన ప్రబలపైనుంచి కొందరు వైసీపీ అభిమానుల్ని రెచ్చగొట్టేలా మాట్లాడారని అన్నారు పేర్ని నాని. ఆ మాటలు పోలీసులకు వినపడినా వారు చెవులు మూసుకుని ఉన్నారని, ఆ తర్వాత వైసీపీ ప్రభలపై టీడీపీ వాళ్లు రాళ్లు రువ్వారని, కర్రలు విసిరారని అయినా కూడా వైసీపీ శ్రేణులు సంయమనం పాటించాయని చెప్పారు. చివరకు ఆత్మరక్షణ కోసం ఆ దాడిని వైసీపీ శ్రేణులు అడ్డుకోవాలని చూస్తే అప్పుడు పోలీసులు తమ వారిని నిలువరించారని, టీడీపీకి వత్తాసు పలికారని అన్నారు పేర్ని నాని.

టీడీపీ కార్యకర్తలు గొడవ చేస్తుంటే పోలీసులు స్పందించకపోగా.. బాధితులైన వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడం దారుణం అని అన్నారు. జాతరలో ప్రభలకు పూజలు చేస్తున్న ఓ పూజారి కుమారుడిని కూడా ఈ కేసులో అరెస్ట్ చేశారన్నారు. ఈ రాష్ట్రంలో చట్టం, న్యాయం, ధర్మం లేవని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలకు పోలీసులు తొత్తులుగా మారిపోయారన్నారు. పసుపు ఉద్యోగులంటూ మండిపడ్డారు. ఖాకీ చొక్కాల మాటున, టీడీపీకి వత్తాసు పలుకుతూ వారు ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. పెనుగంచి పోలీసులు ఎప్పటికైనా సమాధానం చెప్పుకోవాల్సిన రోజు వస్తుందని హెచ్చరించారు. ఆ రోజు మూడేళ్లకయినా, లేక నాలుగేళ్లకైనా, ఐదేళ్లకైనా రావొచ్చని అన్నారు పేర్ని నాని.

అయితే పెనుగంచిప్రోలు ఘటనపై టీడీపీ వాదన మరోలా ఉంది. తిరునాళ్లలో వైసీపీ వాళ్లు కావాలనే తమపై దాడి చేశారనేది వారి ఆరోపణ. అదే సమయంలో పోలీసులపై కూడా వైసీపీ కార్యకర్తలు కొందరు దాడి చేశారని, గాయపరిచారని అంటున్నారు. పెనుగంచిప్రోలు ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే అందులో తమవారి తప్పులేదని వైసీపీ అంటే, తమవారిది అసలు తప్పే కాదని టీడీపీ నేతలు చెబుతున్నారు. చివరకు వైసీపీ నేతలు పోలీసుల్ని టార్గెట్ చేయడం విశేషం. తప్పుడు కేసుల్లో తమ వాళ్లని పోలీసులు ఇరికించారని, కచ్చితంగా సమాధానం చెప్పుకునే రోజు వస్తుందని పేర్ని నాని అన్నారు.

# రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు పునరుద్ధరణ

విశాఖ,22 మార్చి (క్రాంతి న్యూస్ ):రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. ఈ మేరకు గుర్తింపు పత్రాన్ని బ్లూ ఫాగ్ సంస్థ ప్రతినిధులు విశాఖ జిల్లా కలెక్టర్‌కు శనివారం అందించారు. రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్‌గా విశాఖలోని రుషికొండకు పేరుంది. అంతటి ప్రాధాన్యమున్న గుర్తింపు గతంలో తాత్కాలికంగా రద్దయింది. బీచ్ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్‌గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందిస్తుంది. కొంతకాలంగా బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, నడక మార్గాలు దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయి. మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు సరిగా లేవు. నిర్వహణ అధ్వానంగా ఉన్న చిత్రాలతో కొందరు డెన్మార్క్ సంస్థకు ఫిర్యాదు చేశారు.

బ్లూఫాగ్ గర్తింపు రద్దు కావడంతో రుషికొండ బీచ్ పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. బ్లూఫాగ్ హోదా కొనసాగేలా చర్యలు తీసుకుంది. బీచ్‌పై అభ్యంతరాలు వచ్చిన అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టింది. బీచ్ వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. బీచ్ పరిశుభ్రతపై పర్యటకులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు రద్దుకు బాధ్యులుగా పలువురు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు సైతం వేసింది. పర్యటక శాఖ తీసుకున్న అనేక చర్యల కారణంగా ఎట్టకేలకు రుషికొండ బీచ్‌కు తిరిగి బ్లూఫాగ్ గుర్తింపు మళ్లీ లభించింది.

# ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను మూసివేయాలి..

## బి.యస్.ఫ్ మరియు యస్.యస్.యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా...

హనమకొండ,22 మార్చి (క్రాంతి న్యూస్):హనుమకొండ నగరంలోని వడ్డేపల్లి ఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను మూసివేయాలని పాఠశాల ముందు బహుజన విద్యార్థి సంఘం(బి.యస్.ప్) మరియు స్వేరో స్టూడెంట్ యూనియన్ (యస్.యస్.యూ) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా బి.ఎస్.ఎఫ్ కే.యూ ఇన్చార్జి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మరియు స్వేరో స్టూడెంట్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏల్తురి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ పెట్రోల్ పంపులో శ్రీ చైతన్య పాఠశాల నడుపుతూ అకాడమిక్ ఇయర్ మధ్యలో తల్లిదండ్రులకు చెప్పకుండా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అకాడమిక్ ఇయర్ మధ్యలోనే ఆకస్మాత్తుగా పాఠశాలను హన్మకొండ పెట్రోల్ పంపు నుండి వడ్డేపల్లి ఎన్జీవోస్ కాలనీకి మార్చినారని అసలు అకడమిక్ ఇయర్ మధ్యలో పాఠశాలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడం అనేది ప్రభుత్వ విద్యాశాఖ నియమ నిబంధనలకు విరుద్ధమని దానికి విరుద్ధంగా పాఠశాలను తరలించారని అది ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నదని దానికి ఎలాంటి గ్రౌండ్ లేదని ఎలాంటి బోర్డు లాంటివి లేకుండా నిర్వహిస్తున్నారని అనుమతి ఉందని చెప్పేసి తల్లిదండ్రులు మోసం చేస్తూ ఉపాధ్యాయులకు విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని టార్గెట్ పెడుతూ వారిని పలు కాలనీ లకు ఎండలో ప్రచారానికి పంపుతూ ఇబ్బందుల గురి చేస్తున్నారని ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని ముందు ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు వార్కల ప్రసన్న కుమార్, మహమ్మద్ అలీమ్ పాష,దుర్గం రవి,చెట్టుపల్లి శివకుమార్, రమేష్ ,వంశి తదితరులు పాల్గొన్నారు..




# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై 10 కోట్ల నిధులు మంజూరు చెయ్యాలని మంత్రిగారికి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ గార్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారి దృష్టికి తీసుకువచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు మరియు శాంతినగర్ కాలనీ వయ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టెర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు మరియు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ మరియు సిసి రోడ్లు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు.. అతిత్వరగా మంత్రిగారు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వరుస ఉద్యోగాలతో విజయం



ఆదిలాబాద్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముస్కు వినోద్‌రెడ్డి, నంద దంపతుల కుమారుడు ముస్కు సిద్ధార్థ రెడ్డి వరుస ఉద్యోగాలు సాధిస్తూ ఆదర్శంగా నిలిచాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈయన ప్రాథమిక విద్య ఆదిలాబాద్‌లో పూర్తి కాగా, ఇంటర్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో చదివాడు. నాగ్‌పూర్‌లోని ఎన్ఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. చదువు పూర్తి కాగానే, ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వచ్చింది. తొలిసారిగా గ్రామీణ వికాస్ బ్యాంకులో సెక్టార్ అధికారిగా ఉద్యోగమొచ్చింది. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పోస్టుకు పరీక్ష రాయడంతో అందులో మేనేజర్ ఉద్యోగం వచ్చింది. అంతలోనే కేంద్ర ప్రభుత్వ పరిధిలో పోస్టుల నోటిఫికేషన్ వెలువడంతో దరఖాస్తు చేసి, తిరిగి సన్నద్ధం అయ్యాడు. ఈ సారి ఏకంగా కేంద్ర పరిశ్రమ, వాణిజ్య పన్నుల శాఖ(ఈసీజీసీ లిమిటెడ్) పీఓగా ఎంపికయ్యాడు. కేంద్ర సర్వీసులో ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులతో పాటు బంధు, మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నా

# అక్రమ అరెస్టులను ఖండించండి...

## సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్.




ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏ టి యు సి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో నేడు ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తే నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదని కావున కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, అక్రమ అరెస్టులతో ప్రజల కోరికలను తీర్చలేరని, కావున వెంటనే ప్రజల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా రెస్ట్ అయినటువంటి సిపిఐ ఏఐటీయూసీ నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు.

అరెస్ట్ అయిన వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్కరాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్, స్థానిక నాయకులు ప్రభాకర్, జంబు, సాగర్, గిరి, సామిల్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

## విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్



రామగుండం,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ఒకినావా కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మరియు విశ్వ భారతి విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో విశ్వ భారతి హైస్కూల్లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విశ్వభారతి నవోదయ సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కరాటే బెల్ట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులు తమ విన్యాసాల ద్వారా పేరెంట్స్ ను కరాటే ప్రతినిధులను అబ్బురపరిచారు . తమ విన్యాసాలను నైపుణ్యాలను చూపించి బహుమతులు గెలుచుకున్నారు. బెల్ట్ టెస్ట్ అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ , చెప్యాల కేశవరావు , హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ , కరాటే మాస్టర్ మొండయ్య , ,ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు.




బెల్టుల ప్రధాన అనంతరం కరాటే ప్రతినిధులు తల్లిదండ్రులు విద్యార్థులు కరాటే గ్రాండ్ మాస్టర్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ అయినటువంటి మొండయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ టీచర్ కావ్య ,బ్లాక్ బెల్ట్ క్రాంతి, అమృత్ మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుణమాఫీని అటకెక్కిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు : హరీశ్‌రావు



హైదరాబాద్ ,,22 మార్చి (క్రాంతి న్యూస్ ):అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని దారుణంగా మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనతో రుణమాఫీ కథ ముగించే కుట్ర చేస్తున్నారని స్పష్టమవుతున్నదని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం హరీశ్‌రావు మాట్లాడారు.

సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు అప్పుప చేసి, మిత్తితో సహా బ్యాంకులకు కట్టారని హరీశ్‌రావు తెలిపారు. తమకు రుణమాఫీ ఎప్పుడు అవుతుందని వాళ్లు ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారని అన్నారు. కానీ ఇవాళ వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటనతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అయ్యిందని వ్యాఖ్యానించారు. ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ ప్రజలకు, రైతులకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేసి తీరాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూనే ఉంటుందని.. రుణమాఫీ హామీ అమలును ప్రణాళిక ప్రకారం అటకెక్కించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# నలుపు రంగు క్యారెట్లను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



హెల్త్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): క్యారెట్లు.. ఈ పేరు చెప్పగానే సహజంగానే చాలా మందికి నారింజ రంగులో ఉండే క్యారెట్లే గుర్తుకు వస్తాయి. కానీ క్యారెట్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. ముఖ్యంగా మనకు నలుపు రంగులో ఉండే క్యారెట్లు కూడా లభిస్తున్నాయి. ఈ క్యారెట్లలోనూ పోషకాలు అధికంగానే ఉంటాయి. వీటి రంగు కారణంగా ఈ క్యారెట్లను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ పోషక విలువలు మాత్రం సాధారణ క్యారెట్ కన్నా నల్ల రంగు క్యారెట్లోనే అధికంగా ఉంటాయి. నలుపు రంగు క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకుంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

నలుపు రంగు క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మాన్ని, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ సమస్యలు లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ క్యారెట్లలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం సమస్య నుంచి బయట పడవచ్చు. నలుపు రంగు క్యారెట్లలో పొటాషియం ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**మలబద్దకం సమస్యకు..**

నలుపు రంగు క్యారెట్లలో ఉండే ఫైబర్ సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తాయి. ఈ క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఈ క్యారెట్లను తినడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ క్యారెట్లలో ఉండే ఫైబర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**మెదడు పనితీరుకు..**

ఈ క్యారెట్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. మెదడు ఆరోగ్యానికి నలుపు రంగు క్యారెట్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిన తింటే మెదడు యాక్టివ్ గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. నలుపు రంగు క్యారెట్ల ద్వారా ప్రయోజనాలు పొందాలంటే వీటిని నేరుగా పచ్చిగానే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు కూడా అధికంగా లభిస్తాయి. ఈ క్యారెట్లతోనూ కూరలు చేసుకోవచ్చు. ఇలా నలుపు రంగు క్యారెట్ల వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

# బీర్‌ను సేవిస్తే లాభమా..? నష్టమా..?

హెల్త్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మద్యం ప్రియులు బీర్లను అధికంగా సేవిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఎర్రని ఎండలో చల్లని బీర్ తాగితే వచ్చే మజాయే వేరని చెప్పి మద్యం ప్రియులు బీర్లను తాగుతుంటారు. అయితే ఆరోగ్య పరంగా చూస్తే మోతాదులో బీర్ తాగితే లాభాలే పొందవచ్చని, కానీ అతిగా మాత్రం దీన్ని సేవిస్తే లాభాలు కలగకపోగా, నష్టాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీర్ ప్రపంచ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఆల్కహాలిక్ బేవరేజ్‌గా ప్రసిద్ధి చెందింది. బీర్ తాగడం వల్ల పలు లాభాలు ఉంటాయని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. బీర్‌ను సేవిస్తే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. అలాగే కిడ్నీ స్టోన్స్ కూడా కరిగిపోతాయి.



**మోతాదు మించకూడదు..**

బీర్ వల్ల అందానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. బీర్‌ను కొందరు చర్మానికి నేరుగా అప్లై చేస్తారు. దీంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. కొందరు జుట్టుకు కూడా అప్లై చేస్తారు. ఇది శిరోజాలను కాంతివంతంగా మారుస్తుంది. బీర్‌ను అధికంగా సేవిస్తే శరీరానికి హాని కలుగుతుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. లివర్ చెడిపోతుంది. కాబట్టి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. వారానికి రెండు సార్లు ఒక గ్లాస్ చొప్పున బీర్ తాగవచ్చని ఆరోగ్య నిపుణుల అభిప్రాయం. ఇంతకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని చెబుతున్నారు. కొందరు మాంసాన్ని మారినేట్ చేసేందుకు బీర్‌ను కూడా ఉపయోగిస్తారు. దీంతో ముక్కలు టేస్టీగా ఉండడమే కాదు, మెత్తగా కూడా ఉడుకుతాయి.

**పొట్టలోని అసౌకర్యానికి..**

కడుపు నొప్పిగా ఉన్నప్పుడు ఒక బీర్ తాగితే పోతుందట. బీర్ సహజంగానే కార్బొనేటెడ్ డ్రింక్. కనుక పొట్టలో ఏర్పడే అసౌకర్యాన్ని ఇది తగ్గిస్తుంది. గ్యాస్, అల్సర్ ఉన్నవారు మాత్రం ఈ చిట్కా ప్రయోగించకూడదు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని బీర్‌లో ముంచి ఆ వస్త్రంతో బంగారు నగలను తుడిస్తే అవి తళతళా మెరిసిపోతాయి. చర్మాన్ని మృదువుగా ఉంచడంలోనూ బీర్ పనిచేస్తుంది. బీర్‌ను స్నానం చేసే నీటిలో కాస్త పోసి స్నానం చేస్తే చర్మం మంచి నిగారింపును సొంతం చేసుకుంటుంది. రొయ్యల్ని వండేటప్పుడు కాస్త బీర్ చల్లితే కూర రుచిగా ఉంటుంది. అయితే బీర్ చల్లిన తరువాత ఏ కూరను అయినా సరే అతిగా ఉడికించకూడదు. లేదంటే చిదురు అయ్యే అవకాశాలు ఉంటాయి.

**శిరోజాలు, చర్మానికి..**


బీర్ వల్ల శిరోజాలకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. దీన్ని జుట్టుకు అప్లై చేస్తే మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. బీర్ తాగితే చర్మం తేమగా మారుతుంది. మృదువుగా ఉంటుంది. చర్మ కాంతి పెరుగుతుంది. అధిక వేడి వల్ల చర్మం రక్షించబడుతుంది. కొన్ని దేశాలకు చెందిన వారు తరచూ బీర్ బాత్ చేస్తుంటారు. బీర్‌తో స్నానం చేయడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నమ్ముతారు. బీర్‌ను సేవిస్తే చర్మం పీహెచ్ విలువ సరైన స్థితిలో ఉంటుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీర్ వల్ల వయస్సు మీద పడడం కనబడదు. వృద్ధాప్య చాయలను బీర్ కనిపించనివ్వదు. బీర్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ముడతలను తగ్గిస్తాయి. చర్మం వాపులకు గురి కాకుండా కాపాడుతాయి. ఇలా బీర్‌తో పలు ప్రయోజనాలను పొందవచ్చు. కానీ మోతాదులో సేవిస్తేనే ఈ లాభాలు ఉంటాయి.

# ఈ రెండు సమస్యలు ఉన్న వారు బంగాళాదుంపను అస్సలు తినకూడదు

హెల్త్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): బంగాళాదుంపల్లోని కార్బొహైడ్రేట్‌లు తక్షణ శక్తి అందిస్తాయి. ఇందులోని విటమిన్ బీ6 మెదడుకు మేలు చేస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. అయితే, అందరూ బంగాళాదుంపలు తినకూడదని.. అవి కొందరికి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. అన్ని వయసుల వారికి తగినదే అయినా, కొన్ని రకాల వ్యాధులతో బాధపడుతున్నవారు బంగాళాదుంపలు పరిమితంగా తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు.



బంగాళాదుంపలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిల్లో కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉండటంతో పాటు, విటమిన్ సి, విటమిన్ బి6, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఆలుగడ్డల్లోని కార్బోహైడ్రేట్లు శరీరానికి సత్వర శక్తిని అందిస్తాయి. కఠినమైన శారీరక శ్రమ చేసే వారికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. ఫైబర్ మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



క్రాంతి

ఆదివారం 23 మార్చి 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## ఇంగ్లండ్ కెప్టెన్ సంచలన నిర్ణయం..

స్పోర్ట్స్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ):ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్ హీథర్ నైట్ సంచలన నిర్ణయం తీసుకుంది.



కెప్టెన్సీ నుంచి హీథర్ నైట్ తప్పుకుంది.ఈ విషయాన్ని ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ధ్రువీకరించింది. “ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్సీ పదవి నుంచి హీథర్ నైట్ వైదొలిగింది. 9 ఏళ్ల పాటు కెప్టెన్ సేవలు అందించినందుకు థాంక్యూ నైట్” అని ఈసీబీఎక్స్‌లో పేర్కొంది.

2016లో కెప్టెన్‌గా ఎంపికైన హీథర్ నైట్.. 199 మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఉమెన్స్ టీమ్‌ను ముందుండి నడిపించింది. ఆమె సారథ్యంలోనే 2017 వన్డే ప్రపంచకప్‌ను ఇంగ్లండ్ గెలుచుకుంది. అంతేకాకుండా ఇంగ్లండ్ జట్టును ఐసీసీ టోర్నమెంట్లలో ఫైనల్‌కు కూడా నైట్ చేర్చింది.

కాగా ఇంగ్లండ్ మహిళల క్రికెట్ చరిత్రలో హీథర్ నైట్ తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకుంది. 199 మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ జట్టుకు సారథ్యం వహించిన నైట్.. 134 మ్యాచ్‌ల్లో తన జట్టుకు అద్భుతమైన విజయాలను అందించింది. ఆమె వరుసగా రికార్డు స్థాయిలో ఎనిమిది వన్డే సిరీస్‌లను ఇంగ్లండ్‌కు అందించింది.

అయితే ఇటీవల కాలంలో మాత్రం నైట్ సారథ్యంలోని ఇంగ్లండ్ జట్టు దారుణ ప్రదర్శన కనబరిచింది. గతేడాది యూఏఈ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ స్టేజ్‌లోనే ఇంగ్లీష్ జట్టు ఇంటిముఖం పట్టింది. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌లో కూడా అదే తీరును ఇంగ్లండ్‌ను కనబరిచింది. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ జట్టు పగ్గాల నుంచి ఆమె తప్పుకుంది. ఇంగ్లండ్ కొత్త కెప్టెన్‌గా నాట్ స్కీవర్ బ్రంట్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

## కోహ్లి, సాల్ట్ వీరవిహారం..

### 18వ సీజన్‌లో అదిరే బోణీ కొట్టిన ఆర్సీబీ



స్పోర్ట్స్ న్యూస్,22 మార్చి (క్రాంతి న్యూస్ ):తొలి ఐపీఎల్ ట్రోఫీ వేటను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఘనంగా మొదలు పెట్టింది. ఈడెన్ గార్డెన్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ కు చెక్ పెట్టింది. విరాట్ కోహ్లీ(59 నాటౌట్ : 4 ఫోర్లు, 3 సిక్సర్లు), ఫిలిప్ సాల్ట్(56)లు విధ్వంసక బ్యాటింగ్ చేయగా 7వికెట్ల తేడాతో జయభేరి మోగించిన బెంగళూరు అదిరిపోయే బోణీ కొట్టింది. 175 పరుగుల భారీ ఛేదనలో బౌండరీలతో విరుచుకుపడగా.. ఆఖర్లో కెప్టెన్ రజత్ పాటిదార్(34) సాధికారిక ఇన్నింగ్స్ ఆడి విజయాన్ని తేలిక చేశాడు. 17 సీజన్లు గా టైటిల్ కోసం నిరీక్షిస్తున్న ఆర్సీబీ ఈసారి తమ కలను సాకారం చేసుకొనే దిశగా.. మొదటి అడుగు వేసింది.

ఐపీఎల్ అంటేనే చిచ్చరపిడుగుల మెరుపులు. వారెవా అనిపించే స్టార్ ఆటగాళ్ల బ్యాటింగ్ విన్యాసాలు. తొలి మ్యాచ్‌లో ఆర్సీబీ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి విజయాన్ని లాగేసుకుంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌కు అవకాశం ఇవ్వకుండా మరో 2.4 ఓవర్లు మిగిలి ఉండగానే జయభేరి మోగించింది. స్పెన్సర్ బౌలింగ్‌లో వరుసగా 6, 4 బాదిన లివింగ్ స్టోన్(15 నాటౌట్) జట్టుకు అద్భుత విజయంలో భాగమయ్యాడు.

## కష్టాలన్నీ తొలగాయి.. హార్దిక్‌ను ఆపడం కష్టమే

### ముంబయి మాజీ కోచ్

స్పోర్ట్స్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2024.. హార్దిక్ పాండ్యకు ఎన్నో నిద్ర లేని రాత్రులు మిగిల్చిన సీజన్. గుజరాత్ టైటాన్స్‌ను వదిలి ముంబయి జట్టుకు సారథిగా వచ్చాడు. దీంతో రోహిత్‌ను పక్కనపెట్టి మరీ కెప్టెన్సీ తీసుకోవడంతో ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ప్రతి మ్యాచ్ సందర్భంలోనూ ఎగతాళి చేశారు. అయితే, గత టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాండ్యపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం. టీమ్‌ఇండియా విజేతగా నిలవడంలో అతడు కీలకపాత్ర పోషించాడు. దీంతో ఈసారి ఐపీఎల్ లో పాండ్యకు గత అనుభవం ఎదురవదని మాజీ కోచ్ మార్క్ బౌచర్ వ్యాఖ్యానించాడు. 2024 ఐపీఎల్ సీజన్‌లో ముంబయికి అతడే కోచ్‌గా వ్యవహరించాడు.



“హార్దిక్ పాండ్యకు గతేడాది చాలా క్లిష్టమైన సీజన్. మైదానంలో ఎక్కడ కనిపించినా ప్రేక్షకులు హేళన చేశారు. అతడు వాటన్నింటిని భరించాడు. ఇప్పుడు దక్కుతున్న గౌరవానికి వందశాతం అర్హుడే. జీవితంలో ఏ క్రికెటరూ అలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలని భావించడు. కానీ, హార్దిక్ యుద్ధం చేసినట్టు శ్రమించే క్రికెటర్. క్లిష్టమైన సమయాలు, గాయాలు, ఫామ్.. ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకొని వచ్చాడు” అని బౌచర్ వెల్లడించాడు. పాండ్య నాయకత్వంలోని ముంబయి ఇండియన్స్ ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు హార్దిక్ దూరం కానున్నాడు. గతేడాది ముంబయి ఆడిన చివరి మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో సీఎస్కేతో పోరుకు పాండ్య బదులు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తాడు.

నిర్భయంగా ఉండే తత్వం: హర్భజన్

“ హార్దిక్ పాండ్య నమ్మకమైన ప్లేయర్. పాజిటివ్ దృక్పథం ఎక్కువ. ఆత్మవిశ్వాసంతో ఏ పనినైనా అలవోకగా చేసేస్తాడు. అదే ఇతరుల నుంచి పాండ్యను వేరు చేస్తుంది. గతేడాది అతడు ఎదుర్కొన్న వాటిని చూస్తే చాలా బాధేసింది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. రెండు ఐసీసీ ట్రోఫీలను టీమ్‌ఇండియా నెగ్గడంలో పాండ్య పాత్ర ఉంది. ప్రస్తుత సంవత్సరంలో పాండ్య అత్యుత్తమ స్థితిలో ఉన్నాడు. పొరపాట్లన్నీ గతేడాది ముగిసిపోయాయి. ఇప్పుడు కొత్తగా ప్రారంభించనున్నాడు” అని భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు.

## ఇంగ్లండ్ క్రికెట్ జట్టు కోచ్ పదవికి

### లూయిస్ గుడ్‌బై

స్పోర్ట్స్ న్యూస్ ,22 మార్చి (క్రాంతి న్యూస్ ): ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కోచ్ పదవి నుంచి జాన్ లూయిస్ తప్పుకొన్నాడు. మహిళల టీ20 ప్రపంచకప్‌లో పేలవ ప్రదర్శనకు తోడు యాషెస్ సిరీస్‌లో మెరుగైన ఫలితాలు సాధించలేకపోవడంతో జాన్ లూయిస్ కోచింగ్ బాధ్యతల నుంచి వైదొలిగాడు. 2022 నుంచి జాన్ ఇంగ్లండ్ మహిళల జట్టు కోచ్‌గా వ్యవహరిస్తుండగా... ఆ జట్టు 2024 టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశకే పరిమితమైంది.



ఇక వేర్వేరు ఫార్మాట్లలో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లోనూ ఇంగ్లండ్ జట్టు పేలవ ప్రదర్శన కనబర్చింది. ‘ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌తో పాటు ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన స్థాయికి తగ్గట్లు లేదు.

జట్టులో ప్రతిభకు లోటు లేదు. మరో మెరుగైన కోచ్‌ను నియమిస్తాం. త్వరలో జరగనున్న వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ మంచి ఫలితాలు సాధిస్తుందనే నమ్మకముంది’ అని ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.

గువాహటి: జాతీయ అండర్-23 మహిళల వన్డే ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన నాలుగో క్వార్టర్ ఫైనల్లో ఉత్తరప్రదేశ్ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో మమత సారథ్యంలోని హైదరాబాద్ జట్టుపై విజయం సాధించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది.

మొదట బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు 49.1 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌటైంది. స్టార్ ప్లేయర్ గొంగడి త్రిష (14 బంతుల్లో 3) విఫలమవ్వగా... కెప్టెన్, వికెట్ కీపర్ మమత (83 బంతుల్లో 77బీ 7 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది.

సాక్షి రావు (37 బంతుల్లో 36బీ 1 ఫోర్), కావ్య (63 బంతుల్లో 30బీ 3 ఫోర్లు) రాణించారు. ఉత్తరప్రదేశ్ బౌలర్లలో గరీమా యాదవ్, సోనమ్ యాదవ్ 3 వికెట్ల చొప్పున తీయగా... ఏక్తాకు 2 వికెట్లు లభించాయి.

అనంతరం ఉత్తరప్రదేశ్ జట్టు 44.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 203 పరుగులు సాధించి విజయం ఖరారు చేసుకుంది. తృప్తి సింగ్ (99 బంతుల్లో 73బీ 10 ఫోర్లు), ముస్కాన్ మాలిక్ (92 బంతుల్లో 68 నాటౌట్‌బీ 6 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేసి ఉత్తరప్రదేశ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. హైదరాబాద్ బౌలర్లలో కేసరి ధృతి, సాక్షి రావు ఒక్కో వికెట్ తీశారు.

సినిమా న్యూస్
epaper.krtvnews.com

## ‘లుసిఫర్ 2’ సినిమాకి మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే.!



మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ . బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్.

ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. ‘లూసిఫర్ 2: ఎంపురాన్’ కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.

## హీరోతో డేట్ చేయకూడదని శరతు పెట్టారు



‘హరిహర వీరమల్లు’ , ‘ది రాజాసాబ్’ చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి నిధి అగర్వాల్ . తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె పాల్గొన్నారు. ఆయా చిత్రాల విశేషాలతోపాటు కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. ఒక సినిమాలో యాక్ట్ చేసినప్పుడు.. హీరోతో డేటింగ్ చేయకూడదని టీమ్ షరతు పెట్టిందని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించీ ఆమె మాట్లాడారు.

మున్నా మైకేల్’తో సినీ పరిశ్రమలో నా కెరీర్ మొదలైంది. ఇదొక బాలీవుడ్ చిత్రం. టైగర్ ష్రాఫ్ కథానాయకుడిగా నటించారు. ఈ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత టీమ్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించుకుంది. సినిమాకు సంబంధించిన నేను పాటించాల్సిన విధి విధానాలు ఆ కాంట్రాక్ట్‌లో పొందుపరిచి ఉన్నాయి. అందులోనే నో డేటింగ్ అనే షరతు పెట్టారు. సినిమా పూర్తయ్యేవరకూ హీరోతో నేను డేట్ చేయకూడదని దాని సారాంశం. కాంట్రాక్ట్ మీద సంతకం చేసినప్పుడు నేను పెద్దగా ఇవన్నీ చదవలేదు. ఆ తర్వాతే నాక్కూడా ఈ విషయం తెలిసి ఆశ్చర్యపోయా. నటీనటులు ప్రేమలో పడితే వర్క్‌పై దృష్టిపెట్టరని ఆ టీమ్ భావించి ఉండొచ్చు. అందుకే ఇలాంటి షరతులు పెట్టి ఉంటుందనుకున్నా” అని నిధి అగర్వాల్ తెలిపారు.

అనంతరం ఆమె ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. “ఈ ప్రపంచంలో మంచి, చెడు రెండూ ఉన్నాయి. కేవలం మంచి మాత్రమే ఉందనడానికి వీల్లేదు. నేను మంచిదాన్ని కాబట్టి, అందరూ నాతో మంచిగానే ఉంటారు.. నా గురించి మంచిగానే మాట్లాడుకుంటారు అనుకుంటే కుదరదు. కొంతమంది మన గురించి చెడుగాను మాట్లాడుతుంటారు. మంచి లేదా చెడు ఏదైనా సరే చెప్పడానికి ఒక పద్ధతి ఉంటుంది. హద్దులు దాటి.. అసభ్యపదాలు ఉపయోగిస్తూ కామెంట్స్ చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదు. నేను చాలా స్ట్రాంగ్‌గా ఉంటా. ఇలాంటివాటిని పెద్దగా పట్టించుకోను. సోషల్‌మీడియా కామెంట్స్ నాపై పెద్దగా ప్రభావం చూపవు. కానీ, అందరూ నాలా ఉండరు. ఇలాంటి కామెంట్స్ చూసి వారు ఎంతో బాధపడతారు. ఈ విషయాన్ని గ్రహించి మర్యాదపూర్వకంగా కామెంట్స్ చేస్తే బాగుంటుంది” అని ఆమె అన్నారు. ఆమె కథానాయికగా నటిస్తోన్న ‘హరి హర వీరమల్లు’ మే 9న విడుదల కానుంది.

## సినిమా హిట్ అయినా ఆనందంగా లేము: ఆమిర్ ఖాన్



ఆమిర్ ఖాన్ – రాజ్‌కుమార్ హిరాణి కాంబోలో వచ్చిన చిత్రం ‘పీకే’. 2014లో విడుదలైన ఈ సినిమా బాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అయినప్పటికీ తాను ఆనందంగా లేనట్లు ఆమిర్ చెప్పారు. రాజ్ కుమార్ హిరాణి కూడా ఈ చిత్రం విజయాన్ని సెలబ్రేట్ చేసుకోలేదన్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమాను గుర్తుచేసుకున్నారు.

“ఆ సినిమా కథను దర్శకుడు రాజ్‌కుమార్ మరోలా రాసుకున్నారు. కానీ, చిత్రీకరణ జరిగే సమయంలో అది మొత్తం మార్చాల్సి వచ్చింది. తాను అనుకున్న కథ క్లైమాక్స్ మరో సినిమాను పోలి ఉండడంతో.. ఆ కథ తీస్తే కాపీ చేసినట్లు ఉంటుందనుకున్నాం. దీంతో ముగింపు మార్చేశాం. మొదట అనుకున్న క్లైమాక్స్‌ను తెరకెక్కించినట్లైతే ఇంకా బాగుండేది. అందుకే ఈ సినిమా విజయం సాధించినప్పటికీ మేం ఇద్దరం దీని విషయంలో ఆనందంగా లేము” అని చెప్పారు. ఇక సినిమా విడుదలయ్యాక 5 షోలు పూర్తయ్యేవరకూ దాని టాక్ విషయంలో అంచనాలకు రాలేమని ఆమిర్ అన్నారు. కథ బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడూ సినిమాను ఆదరిస్తారని తెలిపారు. తాను నటించిన ‘3 ఇడియట్స్’ సినిమాను కొందరు 7 సార్లు కూడా థియేటర్‌లోనే చూశారని చెప్పారు.

ఇక ఆమిర్‌ఖాన్ – అనుష్క శర్మ జంటగా నటించిన చిత్రం ‘పీకే’. 2014లో విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.800 కోట్లు వసూలుచేసింది. ఆ రోజుల్లోనే ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంది.

## రెండేళ్లయినా తగ్గనే లేదు



“చేసిన సినిమాలు విజయం సాధిస్తున్నప్పుడు ప్రేమాభిమానాలు మెండుగా దక్కుతుంటాయి. కానీ నేను సినిమా చేసే రెండేళ్లయింది. అయినా నాపైన ప్రేమ ఏమాత్రం తగ్గలేదు” అంటూ ఇటీవల చెన్నైలో భావోద్వేగంతో మాట్లాడారు సమంత దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన ఆమె... ఇప్పుడు హిందీ పరిశ్రమపై కూడా ప్రభావం చూపిస్తున్నారు. అక్కడ చేసిన పలు వెబ్ సిరీస్‌లతో హిందీ ప్రేక్షకులకూ ఎంతగానో చేరువయ్యారు. ఆమె వరుస సినిమాలతో మళ్లీ మునుపటిలా కెరీర్‌ని పరుగులు పెట్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటు నటిగానూ, అటు నిర్మాతగానూ వరుసగా ఆమె సినిమాలు చేయనున్నారు. ఆమె నిర్మించిన ‘శుభం’ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. నందినిరెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికీ అంగీకారం తెలిపారు. ఇవి కాకుండా, హిందీలోనూ ఆమె కొన్ని ప్రాజెక్టుల గురించి చర్చలు చేస్తున్నారు సమంత.

## సూర్య రెట్రో నుంచి ‘కనిమా’ సాంగ్ రిలీజ్..



తమిళ నటుడు సూర్య దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు,కాంబోలో వస్తున్న తాజా చిత్రం రెట్రో . యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుంది. మలయాళ నటుడు జోజు జార్జ్, కరుణకరణ్, జయరామ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు మేకర్స్.

రెట్రో నుంచి ‘కన్నమ్మ’ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సంతోష్ నారాయణన్ స్వరపరిచిన ఈ గీతంలో అదిరిపోయే స్టెప్పులతో సూర్య– పూజల జంట ఆడియన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. గ్యాంగ్‌స్టర్ మారిన ప్రేమికుడిని అతడి ప్రేయసి ఎలా బయటికి తీసుకువచ్చింది. తన ప్రేయసి కోసం కథానాయకుడు ఏం చేశాడు అనేది సినిమా స్టోరీ. సొంత నిర్మాణ సంస్థ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తన భార్య జ్యోతికతో కలిసి సూర్య ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com